# Visit of the Hon'ble Vice President of India Shri Jagdeep Dhankhar to Qatar, November 20-21, 2022

November 18, 2022

## ఖతార్‌లో, 2022 నవంబర్ 20-21 తేదీల్లో గౌరవనీయ భారత ఉప రాష్ట్రపతి శ్రీ జగ్‌దీప్ ధన్‌కర్ పర్యటన,

నవంబర్ 18, 2022

1. ఖతార్ దేశ అమిర్ గౌరవనీయ షేక్ తమిమ్ బిన్ హమద్ అల్ థానీ ఆహ్వానం మేరకు 2022 నవంబర్ 20-21 మధ్య గౌరవనీయ భారత ఉప రాష్ట్రపతి ఖతార్‌లో అధికారికంగా పర్యటిస్తారు. అలాగే ఫీఫా (FIFA) ప్రపంచ కప్ 2022 ప్రారంభ కార్యక్రమంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు.

2. వాణిజ్యం, ఇంధనం, భద్రత, రక్షణ, ఆరోగ్యం, సంస్కృతి, విద్యతో సహా వివిధ అంశాల్లో బహుముఖ భాగస్వామ్యంతో భారత్ మరియు ఖతార్ మధ్య సన్నిహిత మరియు స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం 15 బిలియన్ డాలర్లను అధిగమించింది. భారత ఇంధన భద్రతలో ఖతార్ కీలక భాగస్వామిగా ఉంది. అలాగే ఖతార్ ఆహార భద్రతలో భారత్ పాలుపంచుకుంటోంది. పూర్తి స్థాయి ద్వైపాక్షిక దౌత్య సంబంధాలు ప్రారంభమై 50 ఏళ్లయిన సందర్భాన్ని వచ్చే ఏడాది ఇరు దేశాలు జరుపుకోనున్నాయి.

3. ఖతార్‌లో 8,40,000 మంది పైగా భారతీయులు ఉన్న నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించి ప్రజల మధ్య సంబంధాలు కీలకాంశంగా ఉంటున్నాయి. నవంబర్ 20న ప్రారంభ కార్యక్రమానికి హాజరు కావడంతో పాటు గౌరవనీయ ఉప రాష్ట్రపతి తన పర్యటన సందర్భంగా భారతీయ కమ్యూనిటీ సభ్యులతో కూడా భేటీ అవుతారు.

4. అతి పెద్ద క్రీడా కార్యక్రమానికి ఆతిథ్యమిస్తున్న తరుణంలో సన్నిహితమైన మరియు స్నేహపూర్వక దేశమైన ఖతార్‌తో సంబంధాలు పెంచుకునేందుకు, అలాగే ఈ ప్రపంచ కప్‌లో భారతీయులు పోషిస్తున్న పాత్రకు, మరియు అందిస్తున్న సహకారానికి గుర్తింపు లభించేందుకు గౌరవనీయ ఉప రాష్ట్రపతి పర్యటన దోహదపడగలదు.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 18, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.